# మిడ్‌నైట్ ఛానెల్

**న్యూస్ చూసాకా టీవీ కట్టేసి, మా ఆవిడకి మందు ఇస్తుంటే వచ్చిందావిడ... "మీరా...?" అని ఆగిపోయాను ఆ తర్వాత ఏమనాలో తెలీక...**

"ఆయన... మళ్లీ... ప్లీజ్..." అంటూ తడబడింది..

"పదండి..."

మా వెనక వైపున ఉండే ఆ పోర్షన్ గుమ్మానికి కాస్త దూరంలోనే పడి ఉన్నాడాయన. ఒంటిపై స్పృహ లేదు... దగ్గరకెళ్లగానే గుప్పున వచ్చింది విస్కీ వాసన....

"మీరు అటువైపు పట్టుకోండి..." అన్నాను తలవైపు వంగి ఆయన భుజాలకి రెండు వైపులా చేతులేస్తూ....

ఆవిడ కాళ్లవైపు పట్టుకున్నాక ఇద్దరం నెమ్మదిగా ఆయన శరీరం పైకిలేపి లోపలకి నడుస్తుండగా ఆవిడ భుజంపైనున్న పైట కిందకి జారిపోయింది ... చేతుల్లో ఆయన బరువుకి ఆవిడ కొంచెం వంగి నడుస్తుంటే, లోపల మరే ఆచ్ఛాదనా లేని జాకెట్‌లోంచి బలంగా ముందుకు తన్నుకొస్తున్నట్టుగా పచ్చని జంట కలశాలు... లోప లున్న మిగతా భాగాన్ని కూడా దాచలేని తెల్లటి సిల్క్ జాకెట్ అశ క్తత... మేం నడుస్తుంటే లయబద్ధంగా ప్రవోకింగ్‌గా కదులుతూ...

అతికష్టం మీద చూపు మరల్చుకున్నాను...

లోపల గదిలో గోడపక్కగా ఉన్న మంచంపైన నెమ్మదిగా ఆయన్ని పడుకోబెట్టాం.

"థాంక్యూ... మళ్లీ మీకు శ్రమిచ్చాను..." అంది ఆవిడ పైకి లేస్తూ....

"ఫరవాలేదు..." అంటున్న నా చూపులు ఎక్కడ ఇరుక్కు న్నాయో గమనించి కిందకి జారి ఉన్న పైట తీసి పైకి వేసుకుంది సిగ్గుతో...

తెల్లటి గుండ్రటి మొహం, అందంగా మెరిసే పలువరసా, మెడ కింద ఎత్తుగా, బలంగా, కవ్విస్తూ.... కాస్త లావుగా ఉన్నా ఏదో మత్తెక్కించే ఆకర్షణ ఉంది ఆ విగ్రహంలో... మంచిగా కాస్త చిరు బొజ్జతో ఉండే ఆ పొట్టకి రెండువైపులా కరిగించిన కోవాలా మత్తుగా ముడతలు పడ్డ శరీరం... పిచ్చెక్కిస్తోంది నాకు....

ఇబ్బందిగా కదిలింది నా వరస చూసి...

"కాసిన్ని మంచి నీళ్లిస్తారా...?"

చీరకొంగుతో చెమట తుడుచుకుంటుంటే చెమటకి తడిసి తడిగా మెరుస్తున్న బాహుమూలాలు నా నిగ్రహాన్ని చెల్లచెదురు చేస్తు న్నాయి...

వంటింట్లోకి నడుస్తుంటే ఆమె నడుము కింద విశాలంగా ఉన్న భాగం బరువుగా, లయబద్ధంగా కదులుతోంది...

లోపలనించి వచ్చి నీళ్లగ్లాసు అందిస్తుంటే ఆమె మెత్తటి తడి చెయ్యి చల్లగా తగిలింది... ఆమె మొహం భావరహితంగా ఉంది...

నీళ్లు తాగేసి ఖాళీ గ్లాసు అందిస్తూ అయిష్టంగానే ఆమెనించి చూపు మరల్చుకుంటూ చెప్పాను...

"కావాలంటే ఇంటికి తెచ్చుకోమనండాయన్ని తాగటానికి... ఎందుకు పరువు పోగొట్టుకోవడం...?"


☆☆☆

పడుకున్నాక కానీ నిద్ర పట్టలేదు నాకు...

మా అబ్బాయికి గవర్నమెంటు ఉద్యోగం రావటం, మా ఆవిడ ఆరోగ్యం బాగోపోవటం, ఈ రెండు కారణాల వల్లా ఊర్లో పొలం అమ్మేసి ఇక్కడికొచ్చి ఇల్లు కట్టేసుకుని స్థిరపడిపోయాం.... పై పోర్షన్‌లో మా అబ్బాయీ కోడలూ ఉంటారు... కింద నేనూ, మా ఆవిడా... వెనకాలున్న రెండు రూములు అద్దెకిచ్చాం... నెలరోజుల క్రితంలా వుంది ఆ పోర్షన్‌లోకి దిగారు వాళ్లు...

ఆ ఇల్లు అద్దెకి అడగటానికి వచ్చినప్పుడు చూసానావిడని మొదటిసారి... ముప్పై ఆరేళ్ల వరకు ఉంటాయి... నుదుటిపై పెద్ద బొట్టూ... భుజం చుట్టూ చీర కప్పుకుని తల దించుకునే మాట్లా డింది మాట్లాడినంతసేపు... ఆయనేదో అనారోగ్యంతో బాధపడు తున్నట్టు కనిపించాడు దగ్గుతూ... ఆ మర్నాడే దిగిపోయారు ఆ పోర్షన్‌లోకి... పెద్దగా సామాను కూడా ఏమీలేదు వాళ్లకి...

వారం క్రితంలా ఉంది మొదటిసారి మా ఇంట్లోకి వచ్చిందా విడ...




''ఆయన... పడిపోయారు... కొంచెం సాయం చేస్తారా...?'' అంటే ఏమిటో అర్థం కాక పరుగెత్తాను ... అక్కడి పరిస్థితి చూడగానే అర్థమయింది ఆయన తాగి పడ్డాడని... అప్పుడే ఆవిడ శరీరాన్ని మొదటిసారి దగ్గరగా చూసాను ... అయితే సభ్యత కాదని నన్ను నేను కంట్రోల్ చేసుకున్నాను... కానీ ఈసారి మాత్రం నా వల్ల కాలేదు...

ఓ పక్క మంచంపై అనారోగ్యంతో బాధపడే మా ఆవిడ శరీరం .. మేడవైపు నా కళ్లతో రికార్డ్ అయి రివ్యూ అవుతున్న ఆమె ఫీచర్స్..

అనీజీగాకదిలాను ఇబ్బందిగా ...

ఆమె ఆలోచనల్లో ఎప్పుడు నిద్రలోకి జారుకున్నానో నాకే తెలీదు ...

☆☆☆

**ఇం**టిపై నున్న ఆనప పాదు ఎండిపోయి పైన తమ పోర్షన్‌లోకి ఆకులు ఎగిరి వస్తున్నాయని దాన్ని తీసేయమన్నాడు మా అబ్బాయి ... ఆరోజు పొద్దున్నే ఆ పని పెట్టుకున్నాను ... ఏడెనిమిది కాయలున్నాయి కోస్తే ... అందరికీ పంచిపెడుతుంటే ...

''ఆ వెనక పోర్షన్‌లో వాళ్లకి ఒకటియ్యండి ...'' అంది మా ఆవిడ ...

తలుపు తీసే ఉంది... ముందు గదిలో ఎవరూ లేరు... ఓ క్షణం తటపటాయించి మధ్య తలుపు కర్టెన్ తీసి లోపలకి అడుగెయ్యగానే...

అప్పుడే స్నానం చేసి వచ్చినట్లుంది... టవల్‌తో ఒళ్లు తుడుచుకుంటోంది...

ఎత్తులూ, ఒంపులూ, లోతులూ, శిఖరాలూ... విశాలమైన మైదానాలు ... ఒక్క మాటలో ప్రకృతికి ప్రతిరూపంలా ఉందా తనువు ...

చటుక్కున టవల్‌తో తనని దాచుకోడానికి ప్రయత్నించింది... కానీ విశాలమైన ఆమె దేహాన్ని సగం కూడా కప్పలేకపోయిందా టవల్... నెమ్మదిగా అటు నడిచాను...

తలవంచుకుని ముడుచుకుపోతున్న ఆమెని నా చేతులమధ్య గట్టిగా....

అడ్డు చెప్పే ప్రయత్నమేదీ చెయ్యలేదామె..

నేను అడ్వాన్స్ అవబోతుంటే ఆపి చెప్పింది నవ్వుతూ...

''బయట తలుపేసి రండి...''

దేనికీ సిగ్గు పడలేదామె... అసలు ఉట్టప్పుడు బయట అమాయకంగా ఏమీ తెలీనట్టు భుజం చుట్టూ కొంగు కప్పుకుని తల దించుకుని పక్కకు తప్పుకుంటూ వెళ్లిపోయేది తనేనా అని ఆశ్చర్యమేసింది ...

ఆ తర్వాత తరచూ ఆ ఇంటి తలుపులు మూసుకోవటం,

మా ఒంటి తలుపులు తెరచుకోడం జరుగుతోంది... ఓసారి ఆయన తాగి వచ్చి పడిపోతే ఇద్దరం కలసి ఆయన్ని లోపలకి సాయం పట్టాకా మేము మా పనిలో పడేవాళ్లం- పక్కన ఆయన పడుకుని ఉండగా... మేమలా... నాకెందుకో గిల్టీగా అనిపించేది... తను మాత్రం అసలు అక్కడెవరూ లేనట్టే ఎప్పటిలాగే 'ఫ్రీ'గా ఉండేది...


☆☆☆

ఆవేళ తనెందుకో అన్యమనస్కంగా ఉన్నట్టనిపించింది... రోజులా యాక్టివ్‌గా కాకుండా తనేదో నిరాసక్తంగా ఉన్నట్టనిపించింది... అదే అడిగాను...

చిన్నగా నిట్టూర్చి చెప్పింది...

''మీకు చెప్పద్దనే అనుకున్నాను... కానీ కనిపెట్టేసారు... ఆయ

## ఇంట్లో నటనకు తావులేదు



అంటున్నారు చిరంజీవి ది మెగా స్టార్. నేనూ, నా యాక్టింగ్, నా నిర్మాతలూ ఇవన్నీ ఒక 'మాస్క్'. దాన్ని నా ఇంటి గుమ్మం ఎక్కే ముందే తీసేస్తాను. దాన్ని లోనికి తెచ్చి నా స్వీట్ హోంనీ, అంతకన్నా తీయని సంబంధాలనీ పాడు చేసుకోవడం తెలివి తక్కువ. ఈ నా నిర్ణయాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నా కాబట్టే నా వాళ్ళంతా నన్ను మనస్ఫూర్తిగా ఇష్టపడతారు అంటారు మెగాస్టార్.

నసలు ఇంటి విషయం పట్టించుకోట్లేదు... చాలా కష్టంగా ఉంది... నేను మాత్రం ఎంతకాలం ఇలా చేతిలో పైసా లేకుండా నెట్టుకొస్తాను చెప్పండి...''

''ఒక్క నిమిషం'' అని లేచి డ్రెస్ అయి మా ఇంటికి వెళ్లి వచ్చి జేబులోంచి వెయ్యి రూపాయలు తీసిచ్చి చెప్పాను.

''నా దగ్గర మొహమాటపడతావేం... ఈసారి అవసరమైనప్పుడల్లా నన్నడుగు...''

''వద్దొద్దు... నేనందుకే మీతో చెప్పలేదు...'' అంటూ మొహమాట పడింది...

''ఫరవా లేదు... నా అవసరం నువ్ తీర్చినపుడు నీ అవసరం నేను తీర్చాలిగా... ఈనెల నించి మీరు అద్దెకూడా ఇయ్యక్కర్లేదు...''

''మీ ఋణం ఎలా తీర్చాలి...'' అంటున్న ఆమెని ఆపి దగ్గరకి లాక్కుని చెప్పాను ఎలాగో...

☆☆☆

ఆ రాత్రి నేను వెళ్లినపుడు ఆయన లోపలగదిలో పడుకుని ఉండటం గమనించి-

''ఈవేళ తాగకుండా వచ్చినట్టున్నాడే...?'' అన్నాను...

'అవున'ంటూ నిట్టూర్చింది....

'ఏమయింది...' అన్నాను తన కళ్లల్లో బాధ గమనించి.

''పొద్దున్న డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లాను... లివర్ మొత్తం పాడయిపోయిందట... వెంటనే అడ్మిట్ చేసి ట్రీట్‌మెంట్ మొదలెట్టకపోతే ప్రాణానికే ప్రమాదమన్నారు ... నలభైవేల దాకా అవుతుందిట ... అంత డబ్బు ఎక్కడ్నించి తేను...? ఇక మా జీవితమింతేనేమో ...?''

''బాధపడకు... ఏమైనా మార్గం ఆలోచిద్దాం...'' అన్నాను తన భుజంపై చెయ్యేసి

''ఏ మార్గం లేదు... మీరైనా ఎన్నిసార్లు ఆదుకుంటారు...?''

''మనుషులన్నాకా ఒకరికొకరు 'సాయం' చేసుకోపోతే ఎలా ...? అసలు నాకో ఆలోచన ఉంది... నిజానికి నీకు చెప్పకుండా అది అమలు చేసి ఆశ్చర్యపరుద్దామనుకున్నాను... కానీ చిన్న ఇబ్బంది వచ్చి పడింది... అదే ఆలోచిస్తున్నాను...''

''ఏమిటది...?''

''మా ఊర్లో ఓ ఎకరం పొలం చాలా రోజుల్నించి కోర్టు తగాదాల్లో నలుగుతోంది... దాని విషయం మా లాయరుకి అప్పచెప్పి వచ్చాం ... అలా దాని విషయం మర్చిపోయాం- అంత హఠాత్తుగా క్రితం వారం మా లాయరు లెటర్ రాసాడు... ఆ కేసు మేము నెగ్గామని ... ఈ విషయం ఇంట్లో ఎవరికీ తెలీదు... అది అమ్మితే లక్ష దాకా వస్తుంది... అది తెలీగానే నాకెందుకు అది అమ్మి ఆ డబ్బు నీకియ్యాలనిపించింది...''

''నాకా...'' అంది ఆశ్చర్యంగా.

''అవును... కావటానికి ఒకాయన రెడీగా ఉన్నాడు. అయితే చిన్న ఇబ్బంది వచ్చింది''

''ఏమిటది...?''

''ఇప్పటిదాకా ఈ కేసు తాలూకు లాయర్ ఫీజ్ పాతికవేల దాకా అయింది .... అది ఆయనకిస్తే కానీ ఆ భూమి మనది కాదు ... మా అబ్బాయిని అడిగితే ఎందుకంటాడు... మొదటకే మోసం వస్తుంది... ఏం చెయ్యాలో అర్థం కావట్లేదు... తెలిసున్న ఇద్దరు ముగ్గురిని అడిగానా... లేదనేసారు...''

''..........''

''ఏదైనా మార్గం ఆలోచిద్దాంలే ...'' అంటూ లేవబోతుంటే ...

''అదేమిటి, వచ్చిన పని కాకుండానే వెళ్లిపోతున్నారా ...?'' అంది నా చెయ్యి పట్టుకుని.

''నువ్వేదో బాధలో ఉన్నావ్... అందుకని ...'' అంటుంటే ఆపి తనపైకి లాక్కుని-

''బాధలు మర్చిపోటానికేగా ఇది...'' అంటూ ... ఆ బయట

గదిలోనే...

☆☆☆

''నాకో ఆలోచన వచ్చింది...'' అంది

''ఏమిటది...?''

''నాకు తెలిసిన ఒకావిడ వడ్డీకి డబ్బులిస్తుంది... ఈరోజు వెళ్లి అడిగాను... మూడు రూపాయల వడ్డీకి పాతికవేలివ్వటానికి ఒప్పుకుంది... పొలం అమ్మగానే ఆవిడ డబ్బు ఇచ్చెయ్యచ్చు...''

''ఇదేదో బానే ఉంది... ఆ డబ్బు వస్తే మీ ఆయనకి వైద్యం చేయించి మిగతావి నీపేర బ్యాంక్‌లో వేద్దాం...''

''మరింకెందుకు ఆలస్యం... రేపే వెళ్లి తెస్తాను'' నాపైకి జరుగుతూ ఆ మర్నాడే పాతికవేలు తెచ్చి ఇచ్చింది నాకు...

☆☆☆

''మా ఆవిడ ఏదో మాట్లాడాలిట.... ఓసారి వస్తారా...?'' అన్నాడాయన.

''వస్తాను... పదండి...'' అన్నాను లేస్తూ...

''ఆ పొలం సంగతి ఏమయింది...?'' అంది నన్ను చూస్తూనే కోపంగా...

''ఏ పొలం...?'' అన్నాను తాపీగా కూర్చుంటూ.

''ఏం తమాషాగా ఉందా... 'పార్టీ రెడీగా ఉన్నాడు... లక్ష వస్తుంది అమ్మితే...' అంటే పాతికవేలు అప్పు చేసి తెచ్చి ఇచ్చి రెండు వారాలయింది. ఆ మర్నాటి నుంచీ నా దగ్గరికి రావటం మానేసావ్...?''

పెద్దగా నవ్వాను నేను... ఆ తర్వాత కోపంగా చెప్పాను...

''నువ్ నాకు పాతికవేలిచ్చావా ...? ఇదింకా బాగుంది ... మూడు నెలలుగా ఇంటి అద్దె ఇయ్యలేదు... ఆ సంగతి అడగాలని నేను అనుకుంటుంటే... అబ్బో... నువ్వేదో పెద్దప్లాన్ వేసినట్టున్నావ్ ... మర్యాదగా నా అద్దె డబ్బులియ్యి...''

నోటమాట రాకుండా చూస్తుండిపోయింది బొమ్మలా... ఆ తర్వాత తేరుకుని ఒక్కసారిగా నామీదకొచ్చి కాలర్ పట్టుకుని ఊపేస్తూ అంది...

''పాతికవేలు తీసుకుని ఇప్పుడిలా మోసం చేస్తావా...?''

విసురుగా విడిపించుకుని అన్నాను...

''ఎవరిది మోసం ... అమాయకులని నీ అందం ఎరవేసి మోసం చేసే నీదా...? నాదా...?'' విభ్రాంతురాలై చూస్తోంది...

''రాఘవా!'' అని పిలవగానే, నెమ్మదిగా బయటకొచ్చాడు. అప్పటిదాకా గోడ వెనకాల ఉన్న రాఘవరావు...

తెల్లగా పాలిపోయింది వాడిని చూడగానే వాళ్లిద్దరి మొహం...

''గుర్తు పట్టావా ఎవరో...? నువ్ మోసం చేసిన వాళ్లలో ఒకడు ...''

''........''

''మీ గురించి నాకు తెలుసు... మధ్య తరగతి వాళ్లింట్లో అద్దెకి చేరటం ... మీ ఆయన తాగి పడినట్టు నాటకమాడి ఆ మిషమీద పిలిచి నీ ఒంపుసొంపులు ప్రదర్శించి నెమ్మదిగా ముగ్గులోకి దింపి నీ పొందు అలవాటు చేసి వీలైనంత డబ్బు లాగుతారు... ఇద్దరూ కలిసి ఉన్న టైమ్‌లో హఠాత్తుగా మీ ఆయన వచ్చి అందరిలో గొడవ చేస్తానని బెదిరిస్తాడు... పాపం వాళ్లు బెదిరిపోయి పరువుకోసం ఏ పదివేలో ఇచ్చి మిమ్మల్ని వదిలించుకుంటారు... మీ వలలో చిక్కిన రాఘవ అలాగే మీకివ్వడం కోసం డబ్బు అవసరమై నా దగ్గరకి వచ్చి విషయం చెప్పి కళ్ల నీళ్లు పెట్టుకున్నాడు...''

''.... ఈసారి మీ నాటకానికి నా ఇల్లు ఎంచుకోవడం మీ దురదృష్టం... మిమ్మల్ని చూడగానే అనుమానం వచ్చి రాఘవని పిలిపించాను ... దాంతో మీ బండారం బయటపడింది.... అందుకే కావాలని నమ్మించి మోసం చేసాను...''

కత్తివేటుకి నెత్తురుచుక్క లేదు ఇద్దరి మొహాల్లోనూ...

''పద రాఘవా...!'' అంటూ బయటకి నడుస్తూ డోర్ దగ్గర ఆగి వెనక్కి తిరిగాను-

''రేపు సాయంత్రం దాకా టైమిస్తున్నాను మీకు... ఆలోగా ఇల్లు ఖాళీ చెయ్యకపోతే పోలీస్‌ని రంగంలోకి దింపాల్సి ఉంటుంది...''

ఆ రాత్రే ఇల్లు ఖాళీ చేసేసారు వాళ్లు...

మర్నాడు రాఘవ బయలుదేరుతుంటే పదిహేను వేలిచ్చి చెప్పాను...

''వాళ్లు నీకియ్యాల్సిన అయిదు నెలల అద్దె, నువ్విచ్చిన పదివేలూ... మొత్తం పదిహేను వేలు... ఇంకెప్పుడు ఇలాంటి వాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండు...''

(అ)

## అవకాశాలు రావాలిగా?

యాభై చిత్రాల్లో నటించి అందరి అభిమానాన్నీ చూరగొంది వాణీ విశ్వనాథ్. అయితే ఇప్పుడు మాతృభాష మళయాళంలో మాత్రమే చేస్తోంది. అదేంటనడిగితే, అవకాశాలు రావాలిగా? నాకు చేయాలనిపించినా చేసేదేముంది? అవకాశాలొస్తే చేస్తాను. ప్రస్తుతం మాత్రం వాణికి అన్నీ 'యాక్షన్' పాత్రలే వస్తున్నాయి మళయాళంలో.

